క్లుప్తంగా

పక్కాగా ఇంటింటా చెత్త సేకరణ



శానిటేషన్ సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ వెంకటరమణయ్య

గుంతకల్లుటౌన్: పట్టణంలోని అన్ని వార్డుల్లో రోజూ ఇంటింటా చెత్తసేకరణ పక్కాగా చేయించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య శానిటేషన్ అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని రాజేంద్రనగర్, కథలగేరి, తిలక్‌నగర్‌లో పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్తసేకరణకు ఆటోలు రోజూ వస్తున్నాయా? లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

యాడికి సీఐగా రోషన్



పెద్దవడుగూరు : స్థానిక సర్కిల్ కార్యాలయంలో యాడికి సీఐగా ఎస్.కే. రోషన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కడప నుంచి బదిలీపై ఆయన ఇక్కడికొచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల్లోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఎవరైనా పాత కక్షలు మనస్సులో పెట్టుకొని గొడవలకు పాల్పడినా, కక్షలు పెంచడానికి కుట్రలు చేసినా సహించబోమని హెచ్చరించారు.

పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ టాప్



పింఛన్ సొమ్ము అందిస్తున్న దృశ్యం

గుత్తి: దేశంలోనే సామాజిక పింఛన్ల పంపిణీలో ఏపీ టాప్‌లో నిలిచిందని వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గుత్తిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన వార్డు వలంటీర్లతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో 67 లక్షల మందికి పింఛన్ పంపిణీ చేస్తున్నారన్నారు. ఇందుకుగాను ప్రతి నెలా రూ. 2 వేల కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కో–కన్వీనర్ వరదరాజులు, కన్వీనర్లు బ్రహ్మారెడ్డి, వెంకి తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు 75.48 శాతం పింఛన్ల పంపిణీ

యాడికి: మండలంలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద గురువారం తొలిరోజు 75.48 శాతం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 8,135 మందికి గాను 6,140 మందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ నాగేశ్వర రెడ్డి తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు



స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న మాలధారులు

గుత్తి: పట్టణంలో గురువారం లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు. ఈ నెల 22న లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం జరుగనుంది. ఈ నేపథ్యంలో స్వామి మాలధారులు ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను పంపిణీ చేశారు.

గోపురం నిర్మాణానికి విరాళం



సర్పంచ్‌కు నగదు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత

గుత్తి రూరల్: చెర్లోపల్లిలో లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ గోపురం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ జిల్లా నేత కప్పలబండ మధుసూదన్‌రెడ్డి, ఆయన సతీమణి గుత్తి మున్సిపల్ కౌన్సిలర్ సుచరితరెడ్డి గురువారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రూ.10 వేల నగదును సర్పంచ్ అప్పా వెంకటేష్, గ్రామస్తులకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సీవీ.రంగారెడ్డి, బోయగడ్డ రాముడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

• ఎమ్మెల్యే వైవీఆర్



కంట్లపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ప్రజలను కోరారు. గురువారం కండ్లపల్లి, రామగిరి గ్రామాల్లో ప్రభుత్వ భవనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, పార్టీ అన్న బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పని చేస్తున్న ప్రభుత్వ తీరు రామరాజ్యాన్ని తలపిస్తోందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారు. అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరుతున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తమదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం సింగిల్‌గా ఎన్నికల సమరానికి జగనన్న సేన శంఖారావం పూరించిందన్నారు. ఏ ఒక్క అభివృద్ధి చేయని టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం మరోసారి ప్రజలను బురిడీ కొట్టించడానికి ఇస్తున్న మోసపూరిత హామీలను అందరూ గమనిస్తున్నారన్నారు. అవినీతి బాబును అందల మెక్కించాలని చూస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా సీఎం జగన్ ఎన్నికలకు సిద్ధమయ్యారన్నారు. టీడీపీ, జనసేన కూటమిగా ఎన్నికల బరిలో దిగుతుండడం వారికి విజయంపై ధీమా లేదనడాన్ని తేటతెల్లం చేస్తోందన్నారు. అంతకుముందు కండ్లపల్లిలో రూ. 88 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను, రామగిరి గ్రామంలో రూ.62 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనం, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోటంక సుజాత, వడ్డే లక్ష్మీదేవి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, సింగిల్‌విండో మాజీప్రెసిడెంట్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, తిరుమలరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నీలం కాంతారెడ్డి, బోయ రామాంజనేయులు, ఆదినారాయణ, సోమశేఖర్, నాగేష్‌యాదవ్, వెంకట్రామిరెడ్డి, గోపాల్‌నాయక్, రామిరెడ్డి, ఈఓఆర్డీ బీవీ శశికళ, ఏఓ డీ లీనా వసుంధర తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

యల్లనూరు: మండలంలోని పెద్దమల్లేపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీర్రాజు తెలిపారు. ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

గుత్తి రూరల్: మండలంలోని పి.ఎర్రగుడి, పెద్దొడ్డి, తురకపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, పాలకేంద్రం, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించండి



జంతలూరులో పర్యటిస్తున్న సమన్వయకర్తలు శంకరనారాయణ, వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆ పార్టీ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం వారు నీలాంపల్లి, జంతలూరు, కొర్రపాడు, నీలారెడ్డిపల్లి, రోటరీపురం, రెడ్డిపల్లి, అమ్మవారిపేట, రేకులకుంట, దయ్యాలకుంటపల్లి, బొమ్మలాటపల్లి, సంజీవపురం, కేకే అగ్రహారంలో ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్యతో కలసి పర్యటించారు. ముందుగా నీలాంపల్లిలో నాగలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మీద నమ్మకంతో ఒక నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తనను శింగనమల సమన్వయకర్తగా నియమించారన్నారు. ప్రజల ఆశీస్సులతో అందరినీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. శంకరనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కులమత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో సమన్వయకర్త పర్యటన

బుక్కరాయసముద్రం: పి. కొత్తపల్లి, పసులూరు, దండువారిపల్లి, ఏడావులపర్తి, ఓబులాపురం, వడియంపేట, పొడరాళ్ల, బాట్లో కొత్తపల్లి, రేగడి కొత్తూరు, గోవిందపల్లి, భద్రంపల్లి, బోయ కొట్టాల, కొట్టాలపల్లిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఇంటి వద్దే పింఛన్ అందజేసిన ఘనత మాదే



పింఛన్‌దారులకు సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని, అవ్వాతాతలకు ఇంటి వద్దే పింఛన్ సొమ్ము అందజేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని వడ్లపాలెంలో గురువారం ఆయన పర్యటించారు. కాలనీలోని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతం ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలులో జన్మభూమి కమిటీ పెత్తనాన్ని గుర్తు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని, జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత నేరుగా లబ్ధిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం కాలనీ సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో చెత్త కుప్పలు పేరుక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని దోమలతో సావాసం చేయాల్సి వస్తోందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగా పట్టణ ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొందని, సమస్య పరిష్కరిస్తామని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ బాబా, విద్యార్థి విభాగం నాయకుడు మనోజ్‌కాశి, నాయకులు జబ్బార్, గడ్డం గణేష్, గడ్డం పరమేష్, రామచంద్రయాదవ్, పేరం ఆది, జేసీ సూర్యనారాయణరెడ్డి, హరినాథరెడ్డి, ఆయూబ్‌బాషా, లక్ష్మీరంగయ్య, కల్లూరి శ్రీనివాసులు, రియాజ్, షబ్బీర్ బాషా, మహబూబ్ బాషా, ఘోరా, హాజీ, రషీ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పట్టణంలోని ఏటిగడ్డపాలెంలో ఉన్న షంషీర్‌వలి సాహెబ్ వలి దర్గాలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసులో భాగంగా ఆయన దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లింలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మత పెద్ద హయాత్‌ఖాద్రీ, ముత్తువల్లి షరీఫ్‌సాబ్, సుల్తాన్ సాబ్, సయ్యద్ ఖాద్రీ, చందా ఉస్సేన్, నబీరసూల్, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, మాజీ ప్రెసిడెంట్లు సలామ్, జాఫీర్, అయూబ్ బాషా, సలామ్, షాఫీర్, ఎస్ఎస్ భాషా, రఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

బుక్కరాయసముద్రం: విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరమని వక్తలు పేర్కొన్నారు. రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో క్యాటిలైజ్డ్ అండ్ సపోర్టెడ్ బై ది నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సైబర్ సెక్యూరిటీపై జరిగే అవగాహన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీఏసీ హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్, ఫోన్ వాడేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు సైబర్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పర్సనల్ ఇన్ఫర్మేషన్, బ్యాంక్ డిజిటల్ లావాదేవీలను ఎలా భద్రపరుచుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెంకట నాగ జయుడు, కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ హేమంత్‌కుమార్ యాదవ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమార్తెకు బజ్జీలు తెచ్చేందుకు వెళ్లి..

• రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



మృతుడు సురేష్

గుంతకల్లుటౌన్: కుమార్తె కోసం బజ్జీలు తెచ్చేందుకు వెళ్లిన ఓ యువకుడు ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిన ఘటనలో దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు... గుంతకల్లులోని శ్యామ్‌సన్‌పురం ప్రాంతానికి చెందిన బోయ సురేష్ (29)కు భార్య భారతి, ఇద్దరు పిల్లలున్నారు. బేల్దారి పనులతో జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి కుమార్తె కోరిక మేరకు మిరపకాయ బజ్జీలు తీసుకువచ్చేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరిన సురేష్ ఆలూరు రోడ్డులోని నక్షత్ర ప్లాట్స్ ఎదురుగా చేరుకోగానే నియంత్రణ కోల్పోవడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న జొన్న చేనులోకి దూసుకెళ్లింది. ఘటనలో కిందపడిన సురేష్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. రాత్రి ఎంత సేపయినా సురేష్ ఇంటికి రాకపోగా ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు గాలింపు చేపట్టారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం తమకు అందిన సమాచారం మేరకు సురేష్ కుటుంబసభ్యులతో కలసి పోలీసులు నక్షత్ర ప్లాట్స్ వద్దకు చేరుకుని పరిశీలించారు. విగతజీవిగా పడి ఉన్న సురేష్‌ను కుటుంబసభ్యులు గుర్తించి బోరున విలపించారు. భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ రామసుబ్బయ్య తెలిపారు.

గుత్తి ఎస్ఐ-2 గా ఆశా బేగం



గుత్తి: గుత్తి ఎస్ఐ–2 గా ఆశా బేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం దిశా పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న ఆమెను పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. సీఐ వెంకటరామిరెడ్డి సమక్షంలో ఆశా బేగం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీ వైపే రైతాంగం



మాట్లాడుతున్న రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ

అనంతపురం కార్పొరేషన్: రైతులందరూ వైఎస్సార్ సీపీ వైపు ఉన్నారని రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు రైతు విభాగం ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయం, వైఎస్సార్‌సీపీ హయాంలో రైతులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన మేలును వివరిస్తామన్నారు. సమావేశంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి టీసీ నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పర సుబ్బరావు, హనుమంతరాయుడు, ప్రకాష్ రెడ్డి, రాజేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు



పి.జలాలపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటశివారెడ్డి

శింగనమల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెంకటశివారెడ్డి హెచ్చరించారు. గురువారం పి.జలాలపురం గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో చిన్న చిన్న విషయాలకే ఘర్షణ పడడం, చెట్లు నరకడం వంటి ఘటనలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. ఏవైనా సమస్యలు వస్తే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సీఐ శ్రీధర్‌రాజు, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

రజకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

యాడికి: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రజక కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో లింగమయ్య మాట్లాడారు. మండల కేంద్రంలోని దోబీ ఘాట్ స్థలాన్ని కొందరు ఆక్రమించారన్నారు. తూట్రాళ్లపల్లె, పుప్పాల గ్రామాల్లో దోబీఘాట్ స్థలం లేక రజకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 50 ఏళ్లు దాటిన రజకులకు రూ.5వేల ఫించన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, నాయకులు రాముడు, చలపతి, విశ్వనాథ్, వాసు, వెంకటేస్, వాసు, వెంకటేస్, బండల కేశవులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించండి



ఉద్యోగికి సెటిల్‌మెంట్ బకాయిలను చెల్లిస్తున్న డీఆర్ఎం వినీత్‌సింగ్

గుంతకల్లు: ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు ప్రశాంతమైన జీవనం అలవర్చుకోవాలని డీఆర్ఎం వినీత్‌సింగ్ సూచించారు. గురువారం స్థానిక డీఆర్ఎం కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు సెటిల్‌మెంట్ బకాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాదాపు 21 మంది ఉద్యోగులకు రూ.7.9 కోట్లు చెల్లించారు. డీఆర్ఎం మాట్లాడుతూ దశాబ్దాలుగా విధి నిర్వహణలో అనేక ఒత్తిళ్లకు లోనై ఉంటారని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: కుష్టు నివారణపై అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్ పేర్కొన్నారు. గురువారం వెంకటాపురం జెడ్పీ హైస్కూల్‌లో కుష్టు నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కుష్టు లక్షణాలు, నివారణ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిల్‌కుష్ బేగం, ఎంసీహెచ్‌పీ కల్పన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుత్తి రూరల్: మండలంలోని ఊబిచెర్ల గ్రామానికి చెందిన నడిపన్న(58) అనే వ్యక్తి గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. నడిపన్న గత నెల 30న ద్విచక్రవాహనంపై పని నిమిత్తం గుత్తికి వచ్చాడు. పని ముగించుకొని తిరిగి గ్రామానికి వెళ్తుండగా గ్రామ శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై వెనుక నుంచి కారు వచ్చి ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నడిపన్నను చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజనాసుపత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో అక్కడే మృతి చెందాడు.న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

9న నిరంజన గురురంగస్వామి ఆరాధన

పుట్లూరు: మండలంలోని ఎస్.తిమ్మాపురం గ్రామంలో ఈ నెల 9న నిరంజన గురురంగస్వామి ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. మహోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని కోరారు.

ఆలయ ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గార్లదిన్నె: కోటంక కొండల్లో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల నియామకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈఓ బాబు పేర్కొన్నారు. గురువారం ఈఓ మాట్లాడుతూ నూతన ధర్మకర్తల నియామకం కోసం దేవదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆసక్తి ఉన్న వారు 20 రోజులు లోపు దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'రోడ్డు నిబంధనలు పాటించాలి'

కూడేరు: రోడ్డు నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చని ఆర్టీటీ ఏటీఎల్ నల్లపరెడ్డి సూచించారు. గురువారం కూడేరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి సర్కిల్‌లో ఆర్టీటీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై కళాకారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెల్‌ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలను కళాకారులు నాటక రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏటీఎల్, ఏఎస్ఐ రామానాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ఆటో డ్రైవర్లు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, సూచించారు. కార్యక్రమంలో సీఓ సిద్దప్ప, పోలీసు సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడిపత్రి డివిజన్
9912220722, 9010223701
9912220732, 9010588846